TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 281 | ఆదివారం జూన్ 15 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం

తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.



మిగతాది 2లో







## హైటెక్స్‌లో సినీ సందడి

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



మిగతాది 2లో

గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన 02

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల నిధులు మంజూరు

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది.

మిగతాది 2లో

## హరీశ్‌రావు వాదనలు నిరాధారం..

### తప్పుదారి పట్టించేలా ఉన్నాయి: మంత్రి ఉత్తమ్



ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయి. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సే. కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు.

## జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని



కెనడా జరగనున్న జీ-7 సదస్సుకు ప్రధాని హాజరుకానున్నారు. ఆ తరువాత సైప్రస్, క్రొయేషియా దేశాల్లోనూ ఆయన పర్యటించనున్నారు.

02

## విమాన ప్రమాదం..

### రూ.25 లక్షల చొప్పున అదనపు సాయం: ఎయిరిండియా




బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎయిరిండియా .. వారి తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు గాను రూ. 25లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.

మిగతాది 2లో

## ఇప్పటికైనా కళ్లు తెరవండి..

### గోదావరి-బనకచర్లను అడ్డుకోండి: హరీశ్‌రావు

- కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.



మిగతాది 2లో

## కాళేశ్వరం కమిషన్ ఎదుట కాకమ్మ కథలు చెప్పారు: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.



మిగతాది 2లో

# సంపాదకీయం

## ఆ చీకటి రోజుల్లో నేను%-%నా దేశం

వర్తమానం గతంతో ముడివడివుంటుంది. మన ప్రజాస్వామ్య వక్రగతికి ఒక పూర్వ దృష్టాంతం-ఎమర్జెన్సీ. ఈ జూన్ 26కు సరిగ్గా యాభై సంవత్సరాల క్రితం ఆ 'చీకటి అధ్యాయం' మొదలయింది. నేను నా India after Gandhi'లో ఆ చీకటి రోజుల గురించి వివరంగా రాశాను. అత్యవసర పరిస్థితి కాలంలో భారతదేశ చరిత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఎమ్మా టార్లో (%Unsettling Memories. Narratives of the Emergency in Delhi%), గ్యాన్ ప్రకాశ్ (Emergency Chro-nicles: Indira Gandhi and Democracys Turning Point), క్రిస్టొఫెజఫ్రెలాట్, ప్రతినావ్ అనిల్ (India s First Dictatorship: The Emergency, 1975–1977), సుగత శ్రీనివాసరాజు (The Conscience Network: A Chronicle of Resistance to a Dictatorship | Untold History of Indiaµs Emergency Resistance | US Solidarity, Indian Diaspora & Gandhi-Inspired Civil Rights) పుస్తకాలు చదవాల్సిందిగా సూచిస్తున్నాను. ఈ కాలమ్‌లో ఢిల్లీలో ఒక కళాశాల విద్యార్థిగా ఎమర్జెన్సీ కాలంలో నా వ్యక్తిగత అనుభవాలను రేఖా మాత్రంగా వివరిస్తాను. వీడని జ్ఞాపకాలవి. మే 1975లో నేను న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం పూర్తి చేశాను. వేసవి సెలవులకు డెహ్రాడూన్‌లో ఉండే నా తల్లిదండ్రుల వద్దకు వెళ్లాను. సెలవుల్లో ఉన్నప్పుడే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. జూలై మూడవ వారంలో కళాశాల కేంపస్‌కు తిరిగివచ్చాను. ఎమర్జెన్సీ విషయం నా మనసులో లేనేలేదు. ప్రధాని ఇందిర తన ప్రత్యర్థులు అందరినీ ఖైదు చేయడం, దీని ప్రభావాలు, పర్యవసానాలు వర్తమాన, భావి భారతదేశంపై ఎలా ఉంటాయన్న విషయమై నేనేమీ ఆలోచించలేదు. అసలా విషయమే నాకు పట్టలేదు. అప్పుడు నా వయసు 17 సంవత్సరాలు మాత్రమే. కళాశాల క్రికెట్ జట్టులో నాకొక స్థానాన్ని దక్కించుకోవడం గురించే నా ధ్యాస అంతా. ఆ మాటకొస్తే స్టీఫెన్స్‌లోని నా సహపాఠాలు ఎవరికీ రాజకీయాల గురించి పెద్దగా ఆసక్తి లేనివారే. రాజకీయ వ్యవహారాల పట్ల మా ఉదాసీనతను కళాశాల పాలకవర్గం పనిగట్టుకుని ప్రోత్సహించేది. ఢిల్లీ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ యూనియన్ కార్యవర్గ స్థానాలకు ఎన్నికలు చాలా తీవ్ర పోటీతో జరిగాయి. ఆ ఎన్నికలలో ఓటు వేసేందుకు స్టీఫెన్స్ విద్యార్థులకు అనుమతి లేదు! విశ్వవిద్యాలయంలోని ఇతర కళాశాలల%-% హిందూ, హన్స్‌రాజ్, రాంజాస్, కిరోరిమాల్ విద్యార్థులు అందరూ చాలా ఉత్సాహంగా ఆ ఎన్నికలలో పాల్గొన్నారు. సరే, ఢిల్లీకి మరో చివర జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న విశ్వవిద్యాలయం విద్యార్థులు అందరూ రాజకీయాలలో మరింత చురుగ్గా ఉండేవారు. మహాత్మాగాంధీ సన్నిహితుడు సి.ఎఫ్ ఆండ్రూస్ మా కళాశాలలో అధ్యాపకుడుగా ఉండేవారు.

ఈ విషయాన్ని మేము గొప్పగా, సగర్వంగా చెప్పుకునేవాళ్లం. మా కళాశాల నుంచి హర్ దయాళ్, బ్రిజ్‌కృష్ణ చండీవాలా మొదలైన స్వాతంత్ర్య సమరయోధులు వచ్చినప్పటికీ ముంబై, పూణే, కోల్‌కతా, చెన్నై, వారణాసి, అలహాబాద్, పాట్నా తదితర నగరాలలోని కళాశాల?లతో పోలిస్తే స్వాతంత్ర్యోద్యమానికి చేసిన దోహదం వెలవెలబోతుంది. రాజకీయాల పట్ల ఉపేక్ష స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగింది. స్టీఫెన్స్ నుంచి ప్రభవించిన ప్రతిభావంతులు సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ప్రథమ ప్రాధాన్యమిచ్చేవారు. 1960 దశకంలో కొంతమంది మార్క్సిజం పట్ల ఆకర్షితులయ్యారుగానీ వారు కేవలం దారి తప్పినవారు మాత్రమే. వారి సమకాలికులు ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ పదవులనధిష్ఠించడమే లక్ష్యంగా పెట్టుకునేవారు. జర్నలిస్టులు, విద్యావేత్తలు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు అయినవారూ చాలా మంది ఉన్నారు. నాకు తెలిసిన స్టీఫెన్స్ కళాశాలకు గుణ విశేషాలు చాలా ఉన్నాయిగానీ రాజకీయాలలో క్రియాశీలంగా పాల్గొనడం వాటిలో ఒకటి కానేకాదు. మేము వర్తమానంలో నివసించేవాళ్లం, భవిష్యత్తు వర్తమానం అయినప్పుడు మాత్రమే దాని గురించి ఆలోచించేవాళ్లం. వేసవి సెలవుల అనంతరం జూలైలో కళాశాలకు తిరిగివచ్చాను. కళాశాలలో పరిస్థితులు యథాతథంగా ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుల నిర్బంధం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు మమ్ములను ఏ మాత్రం ప్రభావితం చేయలేదు. ఎప్పటిలాగానే పిచ్చాపాటీ చేసేవాళ్లం, సందడి చేసేవాళ్లం, ఆడుకునేవాళ్లం. 1975 ద్వితీయార్ధంలో క్రికెట్‌లో నా నైపుణ్యాలను మరింతగా మెరుగుపరచుకోవడంపై శ్రద్ధ పెట్టాను. అలాగే నా తోటివారు తమ తమ ప్రత్యేక అభిరుచులకు ప్రాధాన్యమిచ్చేవారు. షేక్‌స్పియర్ నాటకాలు చదవడం, బ్రిడ్జి ఆడడం, శాస్త్రీయ సంగీతం వినడం మొదలైన వాటిపై వారు అమితాసక్తి చూపేవారు. సరే, ఎమర్జెన్సీ కొనసాగుతూనే ఉన్నది. దానిమాటున జరుగుతున్న ఘోరాలూ మాకు మెల్లమెల్లగా తెలియవస్తున్నాయి. ప్రధానమంత్రి కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రమేయమున్న ఉదంతాలు తెలిసినప్పుడు దిగ్భ్రాంతికి లోనవుతుండేవాళ్లం. విద్యార్థులు ఎంతగానో అభిమానిస్తుండే విజయన్ (ఉన్ని) నాయర్ విషయం సంజయ్ దృష్టికి వెళ్లింది. ఆయన, విజయన్ డెహ్రాడూన్ స్కూల్‌లో సహ విద్యార్థులు. ఇరువురికీ ఉమ్మడి స్నేహితుడు అయిన ఒక వ్యక్తి ద్వారా కళాశాల అధ్యాపకత్వాన్ని వదిలివేసి, 'దేశాన్ని పాలించడం'లో తనకు సహాయకారిగా ఉండేందుకు రమ్మని సంజయ్ ఆహ్వానించాడు. అయితే ఇందుకు విజయన్ ససేమిరా అన్నారు. తాను తన వృత్తిలో సంతృప్తికరంగా ఉన్నానని సంజయ్‌కు సమాధానమిచ్చారు. యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో మేము ఒక వ్యక్తిని రోజూ చూస్తుండేవాళ్లం. ఆయన గడ్డం గోధుమ రంగులో ఉండేది. ఆయన సులోచనాలు కూడా అదే రంగులో ఉండేవి. గంటల తరబడి అక్కడే కూర్చునేవాడు. సదా కాఫీ తాగుతూ ఉండేవారు. కాఫీ కాకపోతే ధూమపానం. చివరకు మేము ఆ వ్యక్తి ఇంటెలిజెన్స్ బ్యూరో ఏజెంట్ అనే నిర్ధారణకు వచ్చాం. కేంపస్‌లో పరిస్థితుల గురించి వాకబ్ చేయడమే అతని విధి. అందుకే నిత్యం యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో ఉండేవాడు. ఈ అనుభవాలతో, నాలో అప్పటివరకు నిద్రాణంగా ఉన్న రాజకీయ చైతన్యం మేలుకోవడం ఆరంభమయింది.

ఏప్రిల్ 1976 రెండో వారంలో ఒక రాత్రి ఆకాశవాణి ప్రభుత్వ కాకారాయుడు ఒకరు చేసిన ఓ వ్యాఖ్య నా రాజకీయ చైతన్యాన్ని జాగరూకం చేసింది. ఆ రాత్రి మేము ఒక ట్రాన్సిస్టర్ రేడియో చుట్టూ మూగి క్రికెట్ కామెంటరీ వింటున్నాం. పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్‌పై టెస్ట్ మ్యాచ్ చివరిరోజు అది. 400కు పైగా పరుగులు సాధిస్తేగానీ మన జట్టు విజయం సాధించే అవకాశం లేదు. మన లిటిల్ మాస్టర్ల ద్వయం %-%సునీల్ గవాస్కర్, గుండప్ప విశ్వనాథ్ %-% ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఇంకేముంది, ఆకాశవాణిలోని మన వ్యాఖ్యాత తన ఆనందాన్ని ఇలా వ్యక్తంచేశాడు: 'యే ఇందిరాగాంధీ కా దేశ్ హై! యే బీస్ సూత్రి కారికారమ్ కా దేశ్ హై!' (ఇది ఇందిరాగాంధీ భూమి! ఇది ఆమె ఇరవైసూత్రాల కార్యక్రమం అమలవుతున్న దేశం). ఈ వ్యాఖ్య విన్న వెంటనే అది దేశానికి చాలా అవమానకరంగా ఉన్నదని నేను భావించాను. క్రికెటర్లు తమ ప్రతిభాపాటవాలతో దేశానికి సాధించిన కీర్తిచంద్రికలను నిరంకుశ పాలకురాలు అయిన రాజకీయవేత్త ఘనతగా పేర్కొనడం మితిమీరిన భజనపరత్వం కాక మరేమిటి? 1977 సంవత్సరారంభంలో ఎమర్జెన్సీని ఎత్తివేసి సార్వత్రిక ఎన్నికలు ప్రకటించారు. ఇందిర, ఆమె కాంగ్రెస్‌ను వ్యతిరేకించే నాలుగు పార్టీల కలయికతో కొత్త జనతా పార్టీ ఆవిర్భవించింది. మా కళాశాలకు సమీపంలో ఉన్న మారిస్ చౌక్‌లో జనతా పార్టీ ర్యాలీ నొకదాన్ని నిర్వహించారు. వేలాది ఇతర విద్యార్థులతో పాటు నేనూ ఆ సభకు వెళ్లాను. సోషలిస్టు రాజ్ నారాయణ్ నెహ్రూల%-%కీర్తిశేషులు, సజీవులు, పుట్టబోయేవారు%-%పై తీవ్ర విమర్శలు చేశారు. నెహ్రూ సోదరి విజయలక్ష్మీ పండిట్ డెహ్రాడూన్ నుంచి ప్రత్యేకంగా వచ్చి ఆ ర్యాలీలో ప్రసంగించారు పౌర హక్కులు పునరుద్ధరించాలని, తన మేనకోడలి నియంతృత్వ పాలనకు చరమ వాక్యం పలకాలని ఓటర్లకు ఆమె పిలుపునిచ్చారు. పలువురు విద్యార్థి నాయకులు (మా కళాశాలకు చెందినవారు ఒక్కరూ లేరు), జనసంఘ్ నాయకుడు అటల్ బిహారీ వాజపేయి కూడా ఆ ర్యాలీలో ప్రసంగించారు. వాజపేయి ఉపన్యాసం శబ్ద సారళ్యంతో సంస్కారవంతంగాను, శ్రావ్యంగాను ఉన్నది. ఆయన హాస్యోక్తులు, చతురోక్తులకు శ్రోతలు పగలబడి నవ్వారు. క్రికెటేతర వ్యవహారాలు, సెయింట్ స్టీఫెన్స్ కళాశాల వెలుపలి ప్రపంచంపై నా శ్రద్ధాసక్తులను ఆ బహిరంగ సభ ఇతోధికంగా పెంచింది. ఈ ర్యాలీ అనంతరం కొద్దివారాలకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఓట్ల లెక్కింపు ఆరంభమయింది. నేనూ, నా స్నేహితుల బృందం పలు ప్రధానపత్రికల ప్రధాన కార్యాలయాలు ఉన్న బహదూర్ షా జాఫర్ మార్గ్‌కు వెళ్లాము. ఇంటర్నెట్ అప్పటికి ఇంకా సుదూర భావి అద్భుతమే. విశ్వసనీయమైన సమాచారానికి ఆకాశవాణి, దూరదర్శన్‌పై ఆధారపడే పరిస్థితి లేదు. ఒక పత్రికా కార్యాలయం బయట ఒక పెద్ద బ్లాక్ బోర్డ్‌పై ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు ఫ్లాష్ అవుతున్నాయి. అమేథీలో సంజయ్‌గాంధీ ఓడిపోయాడన్న వార్త వచ్చినప్పుడు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సాధారణంగా శుక్రవారం అభిషేక సేవ ఉండటంతో భక్తులకు దర్శన సమయం రెండు.. మూడు గంటలకు పైగా తగ్గుతుంది. దీంతో ఆరోజు కేవలం 60వేల నుంచి 65 వేల మంది భక్తులు మాత్రమే స్వామివారిని దర్శించుకుంటారు. అయితే, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో, వివిధ తితిదే విభాగాల సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే, జూన్‌లో శుక్రవారాల్లో సాధారణం కంటే అదనంగా 10వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం లభించింది. వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో భక్తుల తాకిడి మే 15 నుంచి విపరీతంగా పెరిగింది. శుక్రవారాలైన మే 23న 74,374 మంది, మే 30న 71,721 మంది, జూన్ 6న 72,174 మంది, జూన్ 13న 75,096 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్టు తితిదే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## కాళేశ్వరం కమిషన్ ఎదుట కాకమ్మ కథలు చెప్పారు: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయటపడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు.

"కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా? తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలి. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం" అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

## జీ–7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది.

సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశంలో జూన్ 15–16 తేదీల్లో పర్యటించనున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మొదటి భారత ప్రధాని మోదీనే. పర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. దీనితోపాటు వ్యాపారవేత్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవడం, మధ్యధరా ప్రాంతంతో భారత్ సంబంధాల బలోపేతం, యూరోపియన్ యూనియన్‌లతో సంబంధాలను మరింత పటిష్టం చేసే విధంగా ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి.

అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16–17న కననాస్కిస్‌లో జరగనున్న జీ–7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ–7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ–7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు.

తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల నిధులు మంజూరు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన గద్దర్ ఫౌండేషన్ (%+ఘు౧ఝుతీ ఖీశీబఅఅ్‌ఱశీఅ%) కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. గద్దర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ తరఫున ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

## విమాన ప్రమాదం..

### రూ.25 లక్షల చొప్పున అదనపు సాయం: ఎయిరిండియా

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదంలో ఒక్కరు మినహా అందులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎయిరిండియా. వారి తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు గాను రూ.25లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. టాటా గ్రూపు ప్రకటించిన రూ.కోటి పరిహారానికి ఇది అదనమని పేర్కొంది."ఇటీవల విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఎయిరిండియా సంఘీభావం తెలుపుతోంది. కష్టకాలంలో సాయం అందించేందుకు క్షేత్రస్థాయిలో మా బృందాలు తమ వంతు కృషి చేస్తున్నాయి. బాధిత కుటుంబాల తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు వీలుగా రూ.25లక్షల చొప్పున మధ్యంతర సాయం అందిస్తుంది. టాటా సన్స్ ప్రకటించిన రూ.కోటి పరిహారానికి ఇది అదనం" అని ఎయిరిండియా ఓ ప్రకటనలో పేర్కొంది. అంతకుముందు ఈ ప్రమాదంపై టాటా గ్రూపు ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ స్పందిస్తూ.. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ అండగా ఉంటుందన్నారు. సంస్థ తరఫున రూ.1 కోటి అందజేయడంతోపాటు గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా భరిస్తామన్నారు.

## హైటెక్స్‌లో సినీ సందడి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

### సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్ తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

మొదటిపేజీ తరువాయి

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె–క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## ఇప్పటికైనా కళ్లు తెరవండి..

### గోదావరి-బనకచర్లను అడ్డుకోండి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

"బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే .. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి.

నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి–బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి–బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని

# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

**- వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధి హనుమంతు వెల్లడి**

**- ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14**
నిజామాబాద్ లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రెటరీగా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కలెక్టర్ గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్రజొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్ధవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తిస్తూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్నఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు ఉద్యోగ సంఘాల జె ఏ సి చైర్మన్ అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెూం గార్డ్ రామస్వామికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల (మన వెలుగు) జూన్ 14 :**
పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న



రామస్వామిని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందరని అన్నారు.సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు , ఆర్ఎస్ఐ సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవు

**బోథ్ (మన వెలుగు) జూన్ 14 :**
జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ, నేరడిగొండ పోలీస్ స్టేషన్ ల 2 కేసులు నమోదు,ఇద్దరి అరెస్ట్, రిమాండ్.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేయబడు తుంది. ఇలాంటి చర్యలను తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం ద్వారా ప్రత్యేక దృష్టి.ఇచ్చోడా సీఐ బండారి రాజు.శనివారం అన్నారు.ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్ వాడకం ఇంటర్నెట్ వాడకం పెరిగిపోయిన సందర్భంగా యువకులు మంచి మార్గంలో కాకుండా చెడు మార్గంలో పయనిస్తూ వక్ర బుద్ధితో చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని అందులో భాగంగానే చైల్డ్ పోర్న్ వీడియోలను ఇతరులకు పంపిస్తూ పైశాచిక ఆనందంలో మునిగి తేలుతున్నట్టు యువత సక్రమమైన మార్గంలో పయనించాలని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు. శనివారం ఇచ్చోడ సిఐ బండారి రాజు ఒక ప్రకటన విడుదల చేస్తే, ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం మరియు ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతు/న్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ మరియు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు నమోదు చేయడం జరిగింది.పోర్న్ వీడియోలు చూడటం, వాటిని తయారు చేయడం, పంపిణీ చేయడం మరియు ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తి చేయడమే కాకుండా, మహిళలు మరియు పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయి. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుంది మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుంది.



జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా నిందితులను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 13 వ తారీకున సాయంత్రం 6 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఒక వ్యక్తి నిందితుడు ఠాకూర్ సూర్య సింగ్ అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని, అదేవిధంగా నేరేడుగొండ పోలీస్ స్టేషన్ నందు కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియా నందు అప్లోడ్ చేసిన కారణంగా అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి మరియు ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఇంటర్ బోర్డ్ గుర్తింపు ఉన్న కళాశాలలో చేరాలి

**- జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14**
నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల,తల్లిదండ్రులు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ సూచించారు. ఇంటర్ బోర్డ్ గుర్తింపు ఉన్న కళాశాలలో చేరాలని రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.
నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలకు అఫ్లియేషన్ గుర్తింపు ఉందా లేదా అని స్పష్టం గా తెలుసుకొని మాత్రమే విద్యార్థిని, విద్యార్థులను చేర్పించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మోసపోకుండా కళాశాలకు గుర్తింపు ఉందా లేదా అని తెలుసుకొని మాత్రమే అడ్మిషన్ తీసుకోవాలని స్పష్టం చేశారు. అఫ్లియేషన్ లేని జూనియర్ కళాశాలలో చేరిన తర్వాత ఇంటర్మీడియట్ బోర్డుకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్14:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతోందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని దంతాలపల్లి, నరసింహులుపేట, మరిపెడ మండలాలలో పర్యటించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన పత్రాలను లబ్ధి దారులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ దృక్పథానికి



ప్రతీక. గృహ హక్కు ప్రతి పేద కుటుంబానికి చేరాలన్నదే మా సంకల్పం. ఇది మన మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారి కల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కలను నిజం చేస్తోంది," అని పేర్కొన్నారు.లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి, గ్రామస్థుల సమస్యలను సమీక్షించడం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. ఈ పథకం కింద వందలాది కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటుండటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేసి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్14:**
హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ ప్రస్తుత రాజకీయాలు, డోర్నకల్ నియోజవర్గ అభివృద్ధికి మరింతగా పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరానని తెలిపారు

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పలు పరామర్శలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్14 :**
నిజామాబాద్ రూరల్ నియోజక వర్గం నిజామాబాద్ రూరల్ మండల కేంద్రంలోని గంగస్థాన్ ఫేజ్ 2 లోని రంజిత్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందినందున వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి,వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాలూర్ గ్రామంలోని పట్వారి లక్ష్మణ్ మరణం చెందినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ గ్రంధాలయం చైర్మన్ మార చంద్రమోహన్ , ఎ ఎమ్ సి డైరెక్టర్ బాగారెడ్డి, రూరల్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఉమ్మాజీ నరేష్, ఒకటవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు భోజన్న, కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం.




**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 14:**
కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో జాప్యాన్ని నివారించడానికి ఇరు పార్టీలు రాజీ పడటం ఉత్తమం అని అన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, డివిజనల్ పోలీస్ అధికారి ఎ. రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ లోక్ అదాలాత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, సంకోజీ తనూజ, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14 :**
నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన టి.వినయ్ కృష్ణారెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. పోలీస్ కమిషనర్ ను నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వాగతిస్తూ అభినందించాడు.



# భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్ధవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆయన నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయాన్ని, సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ



రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో అప్పీల్, రివిజన్ వ్యవస్థలు ఉన్నందున పొరపాట్లకు ఆస్కారం లేకుండా దరఖాస్తుల పరిష్కారంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని హితవు పలికారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను పొందుపరుస్తూ తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

### 'రైతు నేస్తం' కార్యక్రమానికి రైతు వేదికలను ముస్తాబు చేయాలి

ప్రభుత్వం ఈ నెల 16న నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని కలెక్టర్



టి.వినయ్ కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిచ్పల్లి మండలం నడిపల్లి, మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతి రైతు వేదికలోనూ నీటి వసతి, టాయిలెట్స్, సరిపడా ఫర్నీచర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు వేదికలు పరిశుభ్రంగా ఉండాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా వేదిక ఆవరణాలలో అందమైన పూల మొక్కలు, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నటించాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమానికి ఆదర్శ రైతులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి జరుపనున్నందున ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

# రక్తదాతలకు సన్మానం





**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 14 :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృతిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది.అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్, ఐ ఎంఏ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్, ఐ ఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి సన్మానించడం జరిగింది. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్ మాట్లాడుతూ.. 18 సంవత్సరల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఐఎంఏ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించడం జరిగింది.

# బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక ఎన్నికల నిర్వహిస్తే ఊరుకోం

**- తెలంగాణ జాగృతిలో భారీగా చేరిన విద్యార్థి నాయకులు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14** తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. తెలంగాణ జాగృతిలో భారీగా విద్యార్థి నాయకులు చేరిన సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని కవిత పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని కవిత పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలని కవిత సూచించారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే



ఎన్నికలు నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు చెప్పుకుంటున్నారని, నేర్పించానని సీఎం రేవంత్ ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసిందన్నారు. ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం లేరని, దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతోందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారు. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని కవిత సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని, కాంగ్రెస్ లోచేస్తున్న జాబ్ లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని కవిత ఎద్దేవా చేశారు.ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని ఆమె అన్నారు.కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డిఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండే,తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.విద్యార్థల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని,దాదాపు 8 వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్, బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.విద్యార్థల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని,దాదాపు 8 వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్, బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు.తక్షణమే ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు.విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని ఆరోపించారు.తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలన్నారు.

# నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**పినపాక (మన వెలుగు) జూన్ 14 :** అశ్వాపురం : మండలం లో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణపురం, మిట్టగూడెం, బట్టీల గుంపు, అమ్మగారిపల్లి, జగ్గారం , అమేర్ధ పంచాయతీలలో కోటి రూపాయల విలువగల అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం మండలంలో ఎన్ఆర్ఈజిఎస్ 2024-25 గ్రాంట్ క్రింద మంజూరైన 2.65 కోట్ల రూపాయల తో నిర్మించిన సీసీ రోడ్ల





కు గాను శనివారం సుమారు ఒక కోటి రూపాయల విలువగల సీసీ రోడ్ల ను ప్రారంభించిన శాసనస భ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గనికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని పనులు ప్రారంభించ డం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు పంచాయతీరాజ్ డి.ఈ వెంకటేశ్వర్లు,ఏ.ఈ చారి, నెల్లిపాక పిఎసిఎస్ అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, భూరెడ్డి వెంకట రెడ్డి, ఖదీర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ కార్యక్రమ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14 :** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచించారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్ , ఉమ్మాజీ నరేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన ఏర్పడింది. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు ప్రాణాలను రక్షించడం లాంటిదేనని ఇ లాంటి గొప్ప కార్యక్రమాన్ని నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. కేవలం స్వార్థ ప్రయోజనాలు రాజకీయ ప్రయోజనాలు కోసమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కార్యక్రమాన్ని చూస్తుంటే రూరల్ కాంగ్రెస్



యువజన నాయకులు పార్టీ కోసమే కాకుండా మానవత్వంతో ఆలోచించి రక్తదానం చేయడానికి ముందుకు రావడం సంతోషకరమని ఆయన వారి సేవలను ప్రశంసించారు. వారికి ఎప్పుడూ ఆ భగవంతుడి కృప, ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం రూరల్ నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు భూపతి రెడ్డి వెల్లడించారు.. అంతర్జాతీయ రక్త దినోత్సవ సందర్భంగా 30 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం అభినందనీయమన్నారు. పార్టీని విస్తృతంగా బలపరుస్తూనే యువజన కాంగ్రెస్ నాయకులు



ఇలాంటి మానవతా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఉమ్మజీ నరేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేసి ఆదుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. చాలామంది యువత వివిధ ప్రమాదాల్లో పడినప్పుడు రక్తస్రావం ఎక్కువగా అవుతుందని, అటువంటివారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్తదానం చేయడం వల్ల ఒక మనిషిని బ్రతికించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, పార్టీ కార్యకర్తలకు యువజన నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆకాశ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్ , బైండ్ల ప్రశాంత్,వంశీ, వెంకటేష్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 14 :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. ఈనెల 11న రాత్రి మోర్తాడ్ గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ మసీద్ ఏరియా నుండి తన కార్ లో వెళుతునడగా మార్గం మద్యలో మసీద్ దగ్గర రోడ్డు పై బైక్ నిలిపి ఉన్న మహమ్మద్ షాహాబాజ్, అబ్దుల్ మజర్ లను బైక్ తీయమని అడుగాగ వారిద్దరూ సురేష్ ని భూతు మాటలు తిట్టి అతని పై బైక్ ఎత్తివేసి, రాడ్ తో తలపై కొట్టారని తెలిపారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఇంకొందరు వ్యక్తులు వారిద్దరికీ సపోర్ట్ గా




వచ్చి సురేష్ ని కొట్టారు అని పేర్కొన్నారు. రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఇచ్చిన పిర్యాదు మేరకు మోర్తాడ్ ఎస్ఐ బి. విక్రమ్ కేసు నమోదు చేసి విచారణ చేసి దాడి చేసిన వారని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. నిజామాబాదు పోలీస్ కమిషనరెట్ పరిధిలో ఎవ్వరయిన భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు,
శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించిన వారిపై పూర్తి స్థాయి నిఘా వ్యవస్థ" ఉంటుందని ప్రతీ ఒక్కరు తమ నడవడికను మార్చు కోవాలని, లేని యెడల వారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖాపరంగా శాంతియుత వాతావారణం కొరకై నిర్విరామంగా కృషి జరుగుతుందని, ప్రజల సహకారం అత్యంత ప్రధానమైనదని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారం ఎవ్వరికైనా తెలిసిన మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.
డయల్ 100
స్పెషల్ బ్రాంచ్ నంబర్: 87126-59777,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ :08462-226090 లకు సమాచారం ఇవ్వగలరు.

### విమాన ప్రమాదం.. ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డు ఆదేశం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు




ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది.విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# కుబేర మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం




## హైదరాబద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్దం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు.పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే.. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు -ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు- చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.



# సక్సెస్ అంటే.. స్వేచ్ఛగా ఉండడమే: సమంత

స్వేచ్ఛను పొందడమే విజయమన్నారు అగ్ర కథనాయిక సమంత. సమంత ప్రధాన పాత్రలో సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. విరామం తీసుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. విరామం తీసుకున్న తర్వాత విజయానికి నిర్వచనం మారిందని అర్థమైందన్నారు."విజయానికి నిర్వచనం ఏంటంటే.. స్వేచ్ఛ అని వెంటనే చెబుతాను. అభివృద్ధి చెందడం, పరిణితి సాధించడం, బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో స్వేచ్ఛ. అదే విజయం. రెండేళ్లుగా నా సినిమా విడుదల కాలేదు. ఈ విరామం సమయంలో నేను స్వేచ్ఛగా ఉన్నాను. నా చుట్టూ ఉన్న వాళ్లు గతంతో పోలిస్తే నేనిప్పుడు విజయం సాధించానని భావించడం లేదు. కానీ, నా దృష్టిలో నేను గతం కంటే ఎక్కువ సక్సెస్‌ఫుల్‌గా ఉన్నాను. నేను చేస్తోన్న ఎన్నో పనులు నాకు ఉత్సాహానిస్తున్నాయి. వాటిని పూర్తిచేయడం కోసం ప్రతిరోజు ఎంతో ఆనందంగా నిద్ర లేస్తున్నాను" అని సమంత చెప్పారు.ఇక సినిమా విషయానికొస్తే.. సమంత బిగ్‌స్క్రీన్‌పై పూర్తిస్థాయిలో కనిపించి రెండేళ్లు అవుతోంది. ఇటీవల వచ్చిన 'శుభం'లో మాతాజీ అనే అతిథి పాత్రలో మెరిశారు. తొలిసారి నిర్మాణరంగంలోకి అడుగుపెట్టి 'శుభం'తో ప్రశంసలు అందుకున్నారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. ఈ నెలలో ఈ చిత్రం ప్రారంభం కానుంది. దీని తర్వాత వరుస చిత్రాలతో అలరిస్తానని ఇటీవల తెలిపారు.

# నటి కల్పికపై మరో కేసు

ప్రిజం క్లబ్ వ్యవహారంలో సినీ నటి కల్పికపై ఇటీవల కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమెపై మరో కేసు నమోదు అయింది. ఇన్‌స్టా వేదికగా అసభ్య పదజాలంతో కల్పిక తనని దూషించిందని పేర్కొంటూ కీర్తన అనే బాధితురాలు తాజాగా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆన్‌లైన్ వేదికగా నటి వేధింపులకు పాల్పడుతుందని ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఆధారాలను పోలీసులకు అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

## రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల



ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ ÷-టసైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది.ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల వడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.



# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ

టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు- తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.

# 100వ చిత్రానికి రంగం సిద్ధం

అగ్ర కథానాయకుడు నాగార్జున తన కెరీర్‌లో కీలకమైన మైలురాయికి చేరువయ్యారు. ఆయన త్వరలోనే వందో చిత్రం చేయబోతున్నారు. వచ్చే నెలలోనే ఆ సినిమా మొదలు పెట్టేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. తమిళ దర్శకుడు రా.కార్తీక్ చెప్పిన కథకి పచ్చజెండా ఊపారు. కొత్తతరానికి అవకాశాలు ఇవ్వడంలో ముందుంటారు నాగార్జున. మరోసారి అదే పంథాలో వెళు తూ తమిళంలో ఒకే ఒక్క సినిమాని తీసిన రా.కార్తీక్‌కి తన వందో చిత్రాన్ని తెరకెక్కించే బాధ్యతని అప్పజెప్పడం విశేషం. ఈ నెలలోనే 'కుబేర', ఆగస్టులో 'కూలీ' సినిమాలతో సందడి చేయనున్నారు నాగార్జున. ఆగస్టు 29న ఆయన పుట్టినరోజు సందర్భంగా వందో చిత్రం లుక్ విడుదలయ్యే అవకాశాలున్నాయి.

# నాకు రాసిపెట్టిలేదని సర్దిచెప్పుకున్నా అంతే!

'ఎన్నో హిట్ చిత్రాల్ని తిరస్కరించినప్పటికీ.. విజయాలబాటలోనే నా ప్రయాణం సాగింద'ని అంటోంది బాలీవుడ్ సీనియర్ కథానాయిక కాజోల్ . ఆమె ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'మా' . ఈ హారర్ థ్రిల్లర్ చిత్రానికి విశాల్ ఫ్యూరియా దర్శకత్వం వహించారు. అజయ్ దేవగణ్ నిర్మించారు. ఇందులో శక్తిమంతమైన తల్లి పాత్రలో కనిపించనుంది కాజోల్. ఈ సినిమా ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కాజోల్ కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది."నేను నటించిన 'సలాం వెంకీ' తర్వాత నా నుంచి వస్తోన్న చిత్రమిది. మూడేళ్ల తర్వాత నా సినిమా థియేటర్‌లో విడుదలవడం సంతోషంగా ఉంది. ఎన్నో ప్రేమకథలతో అలరించిన నన్ను ఈ హారర్ చిత్రంలో సరికొత్తగా చూస్తారు. నేను ఎప్పుడూ ఇలాంటి సినిమా చేస్తానని అనుకోలేదు. కానీ కథలు ఎంచుకున్న ప్రతీసారి నన్ను నేను కొత్తగా తిరిగి ఆవిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం ఈ వృత్తిలో ఉన్నవాళ్లందరికీ తెలుసు. ప్రయోగాత్మక సినిమాల్ని ఎంపిక చేసుకుంటూ తెరపై మనమేంటో నిరూపించుకోవాలని అనుకుంటారు. నాలో ఉన్న మరో కోణాన్ని తెరపై తీసుకురావాలనే ఉద్దేశంతోనే మొదటి సారి హారర్ సినిమాని అంగీకరించా".

### ఎన్నింటిని తిరస్కరించినా...!

"నా సినీ ప్రయాణంలో నేను చాలా చిత్రాలను తిరస్కరించాను. అవి బాక్సాఫీసు వద్ద భారీ విజయాల్ని కూడా అందుకున్నాయి. ఎప్పుడూ సినిమాల్ని తిరస్కరించినందుకు బాధపడలేదు. అవి నాకు రాసిపెట్టిలేవని సర్దిచెప్పుకున్నా. ఉదాహరణకు.. ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'త్రీ ఇడియట్స్'నే తీసుకుందాం. ఈ చిత్రం నా దగ్గరికి వచ్చినప్పుడు నో అని చెప్పా.



నా దృష్టిలో తలరాతపై రాసిపెట్టిందే జరుగుతుంది. ఆమిర్, కరీనా కపూర్ లాంటి వాళ్లు మాత్రమే ఇందులో నటించాలని ముందే నిర్ణయించాడు ఆ దేవుడు. ఇలా నేను ఎన్ని సినిమాలను తిరస్కరించినప్పటికీ.. నా కెరీర్‌లో గొప్ప గొప్ప విజయాల్ని అందుకుంటూనే ఉన్నా".

### షారుక్‌తో నటించాలనుకుంటున్నా

"నేను, షారుక్ ఖాన్ నటించిన 'దిల్‌వాలే దుల్హానియా లే జాయేంగే', 'కుఛ్‌కుఛ్ హెూతా హై' లాంటి ఎన్నో ప్రేమకథలు ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో పదిలంగా ఉన్నాయి. ఎవర్‌గ్రీన్ జోడీగా నిలిచిన మా కలయికలో సినిమా వస్తుందంటే కచ్చితంగా అభిమానులకు ఆసక్తే. నాకు కూడా షారుక్‌తో మరోసారి పనిచేయాలనుంది. ఆయనతో కలిసి నేటి కాలాన్ని, భావోద్వేగాలను ప్రతిబింబించే ఓ ప్రేమకథలో నటించాలనుకుంటున్నా. కానీ భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం".

### ఒక సెలబ్రిటీగా ఓపికగా ఉంటున్నా

"ప్రస్తుతం చాలా మంది సెలబ్రిటీలకు ఎదురవుతోన్న సమస్య 'పపరాజీ కల్చర్'. ఈ ఫొటోగ్రాఫర్ల గురించి నాకు కొంత అవగాహన ఉంది. వారు ఉండకూడని కొన్ని ప్రదేశాలు ఉన్నాయని నేను అనుకుంటున్నా. ఓ సెలబ్రిటీ అంత్యక్రియలలో పాల్గొనడానికి వచ్చినా కూడా వారి వెంట పరుగెత్తి ఫొటోలు తీసినప్పుడు నాకు వింతగా అనిపిస్తుంటుంది. వీళ్లు నేను ఎక్కడికి వెళ్తున్నానో.. ఏ వేడుకలో పాల్గొంటున్నానో.. చూడటానికి కిలోమీటర్ల దూరం నుంచి నన్ను అనుసరిస్తుంటారు. ఇది నాకు ఇబ్బందికరంగా ఉంటుంది. నేను ఒక సాధారణ వ్యక్తి అయితే నన్ను ఇలా ఫాలో అవుతున్నందుకు పోలీసులకు ఫిర్యాదు చేసేదాన్ని. కానీ ఒక సెలబ్రిటీగా ఇలాంటి పనులను చూస్తూ ఓపికగా ఉంటున్నా. వీళ్లు వ్యక్తిగత జీవితాల్లో కూడా మమ్మల్ని ప్రశాంతంగా ఉండనివ్వకపోవడం బాధగా ఉంది".